"నాకు తెలీదు. నువ్వే చెప్పు......" నెమ్మదిగా అంది నిశాంత.

"ప్రాణభయం.............ప్రేమభయం........ప్రేమ సక్సెస్ అయ్యేంతవరకూ మనిషి ఆ భయంతోనే కొట్టుమిట్టాడుతూ వుంటాడు అలాగే ప్రాణభయం కూడా........కాదంటావా?"

"ఏమో తెలీదు......"

"నీకు తెలీదని, తెలిసే చెప్పడానికొచ్చాను అమ్మడూ" ఆమె వడిలో పడుకుని, సూటిగా ఆమె కళ్ళల్లోకి చూస్తున్నాడు సిద్ధార్థ.

రెండు రోజులు తను కనిపించకపోతే, అతను ఏం చేస్తాడు........వాంటెడ్‌గానే అతనికి టెస్ట్ పెట్టింది నిశాంత.

"ఈ రెండ్రోజులూ ఎంత విలవిల్లాడిపోయానో తెలుసా నిశా! నీకు దూరంగా, నిన్ను వూహించుకుని నేను బ్రతకలేను. అందుకే నిర్ణయాని కొచ్చాను. ఏంటో చెప్పుకో."

"ఫస్ట్ స్టెప్ లవ్.....నువ్వు నన్ను ప్రేమిస్తున్నావని ఎప్పుడో చెప్పావు. సెకెండ్........పెళ్ళి.... అవునా?" ఓరకంట చూస్తూ అంది నిశాంత.

"ఎగ్జాక్టలీ.......నీ నిర్ణయం తెలుసుకునేముందు, నాగురించి నువ్వు తెలుసుకోవాలి. అందుకే........"

అతని మన స్తత్వాన్ని అర్థం చేసుకున్న నిశాంత......

"చాలా మంది ప్రేమికులు.........ప్రేమ, పెళ్ళివరకే ఆలోచిస్తారు.........అసలు ఆలోచించాల్సింది పెళ్ళి తర్వాత" సీరియస్‌గా అంది.

"నా మీద నీకు నమ్మకం లేదా? నిన్ను నమ్మించడానికే నన్నేంచెయ్యమంటావో చెప్పు"

అతను చెపుతున్న మాటలన్నీ నిశాంత హేండ్ బ్యాగ్‌లోనున్న పోర్టబుల్ టేప్‌రికార్డర్‌లో రికార్డ్ అవుతున్నాయి.

అకస్మాత్తుగా దేశ్‌ముఖ్ గుర్తుకొచ్చాడు. తను దేశ్‌ముఖ్ చేతిలో ఆయుధమని గుర్తుకురాగానే, మనసు రాయి చేసుకుంది.

"ఇకనుంచీ నేను చెప్పినట్టు చెయ్యాలి. ఎందుకు? ఏమిటి? ప్రశ్నలూ వెయ్యకూడదు" సీరియస్‌గా అంది.

"ఏం చెయ్యాలి చెప్పు?"

"పద.......బార్‌కెళ్ళి మాట్లాడుకుందా....." ఆమె మాటలకి ఆశ్చర్యపోయాడు సిద్ధార్థ

"బార్ కెందుకు? నువ్వు తాగమంటే యిక్కడే తాగుతాను." అని జేబులోంచి విస్కీబాటిల్ తీసాడు అతను.

"విస్కీ బాటిల్ మెయింటైన్ చేస్తున్నావంటే, డ్రింక్ అలవాటు పడ్డావా?" నవ్వుతూ అడిగింది నిశాంత.

"ఎస్! ఇరవై నాలుగంటలూ నా జ్ఞాపకంలో నువ్వే వుండాలి. అందుకే ప్రతి సిప్‌తోనూ

ప్రతి కిక్‌లోనూ నిన్ను గుర్తు చేసుకోడానికి.”

“అంతగా ప్రేమిస్తున్నావా నువ్వు నన్ను?”

“ముస్సోరీ సాక్షిగా......” బాటిల్ ఓపెన్ చేసి గడగడా తాగేస్తూ అన్నాడు అతను.

“నన్ను పెళ్ళి చేసుకోవడానికి మీ వాళ్ళు ఒప్పుకోకపోతే” కొండదిగుతూ అడిగింది నిశాంత.

“నీ కోసం నేను చచ్చిపోతాను. ఇక్కడే, ఈ కొండమీదే దూకి” అతని మాటలకు పిడికిట్లో నలిగిపోయిన గులాభీలా అయిపోయింది నిశాంత మనసు.

ఎటూ తేల్చుకోలేని సందిగ్ధత తనని నాశనం చెయ్యడానికి వచ్చిన శత్రువుని ప్రేమిస్తున్నానని అతనికి తెలిస్తే........?

ఈ ప్రేమంతా నాటకం అని తెలిస్తే...........?

కారు ముస్సోరీ మెయిన్ రోడ్ మీద కొచ్చింది.

సిద్ధార్థ పచ్చి తాగుబోతు కావాలి. వ్యభిచారి కావాలి. అతడ్ని చూసి మహంత కుళ్ళి ఏడవాలి. దేశ్‌ముఖ్ మాటలు గుర్తుకొస్తున్నాయి.

తనకు ప్రేమ ముఖ్యం కాదు.......తన వూరు క్షేమం ముఖ్యం. ఆయనకి తనిచ్చిన మాట ముఖ్యం.

రెస్టారెంటు ముందు కారాగింది. దిగి డోర్ పట్టుకుని నిల్చుంది

“నాకు జవాబు చెప్పలేదు” సిద్ధార్థ అడిగాడు.

“సిద్ధార్థా! అయామ్ సారీ! నువ్వు నాకు బోయ్ ఫ్రెండ్‌ని మాత్రమే. లవర్‌ని కావు. ఎందుకో తెలుసా? నేను నిన్ను ప్రేమించడంలేదు” చెప్పేసి గబుక్కున వెనక్కి తిరిగి రెస్టారెంటులోకి వెళ్ళిపోయిందామె.

నిశాంత చెప్పిన మాటల్ని అర్థం చేసుకోడానికి అయిదు నిమిషాలు పట్టింది అతనికి.

నిజంగా నిశాంత ప్రేమించడంలేదా? ఒక్కసారి అగాధంలోకి కూరుకుపోతున్నట్టుగా వుందతనికి.

ప్యాలెస్‌కు వెళ్ళాల్సిన అతని కారు నేరుగా ఓ బార్ ముందు ఆగింది.

రెస్టారెంటుకొచ్చిన నిశాంత తన అసిస్టెంటుని పిల్చింది. సిద్ధార్థని ఫాలోకమ్మని చెప్పింది.

వాడు ఆఘమేఘాల మీద అతడి కారుని వెంబడించాడు.

ఆ తర్వాత టేప్‌రికార్డర్‌లోని కేసెట్ తీసి కవర్లో పెట్టి దేశ్ ముఖ్ ఎడ్రస్ రాసి తనే స్వయంగా కొరియర్ సర్వీస్‌కి అందజేసింది.

నిన్ను నేను ప్రేమించడంలేదు... అను మాటను తన నోటితోనే విని అతని మనసు

గాయపడుతుందని, ఆ తర్వాత అతను ప్యాలెస్‌కు కాకుండా బార్‌కు వెళతాడని తెలుసు నిశాంతకు

సిద్ధార్థ బార్‌లో తాగి పడిపోవాలి ఆ విషయం దేశ్‌ముఖ్‌కు తెలవాలి. నిశాంత ప్లాన్ ఇది

అంతా నిశాంత అనుకున్నట్టుగానే జరిగింది.

*  *  *  *  *  *  *  *  *  *  *  *

"వెరీగుడ్ మైడియర్ బేబీ! సిద్ధార్థ బార్లో తాగి పడిపోయిన ఫోటోలు ఇప్పుడే నాకందాయి. నువ్వు పంపిన కేసెట్ కూడా అందిందనుకో" దేశ్‌ముఖ్ గొంతులో కసి తీరుతోందన్న ఆనందాన్ని స్పష్టంగా గమనించింది నిశాంత.

"ఫోటోలా? ఫోటోలు నేను పంపలేదు సర్!"

"తెల్సు. ఎప్పుడు ఎక్కడ ఏం చెయ్యాలో నీకు తెలుసు కదూ.......
అలాగే ఇంకొంతమందికి కూడా తెలుసు."

"అంటే .......మీరు నా ఈద కూడా నిఘా వేశారా?" కోపంగా అడిగిందామె.

"తప్పదు బేబీ! వాళ్ళు నాకు ఎడిషనల్ ఇన్ఫర్మేషన్ పంపడానికి కాదు, అవసరమైతే నిన్ను రక్షించడానికి కూడా బైదిబై......... అతనిప్పుడు పూర్తిగా నీ గ్రిప్‌లోకి వచ్చాడు కదూ?"

"అవును"

"నెక్ట్స్ ఫేజ్ ఏంటో తెలుసా? అతను ఉమనైజర్ కావాలి. ఇప్పటి వరకూ నీ ముద్దు స్పర్శతోనే పులకించిపోతున్న అతను అమ్మాయి సుఖంలోని అనుభూతి తెలియాలి. మళ్ళీ మళ్ళీ ఆ అనుభూతి కోసం అతను పిచ్చి కుక్కలా తిరగాలి.

ఆ విషయం మహంతకు తెలిసి కుళ్ళి కుళ్ళి ఏడవాలి నవ్వాడు. నవ్వి నవ్వి అలిసిపోయాడు దేశ్‌ముఖ్.

ఉమనైజర్.........ఆ మాట వినగానే ఉల్లిపొర కాగితంలా వణికిపోయింది నిశాంత మనసు.

"ప్రోగ్రామ్ చెపుతాను విను" దేశ్‌ముఖ్ చెప్పడం ప్రారంభించాడు.

"రేపు రాత్రి సరిగ్గా పది గంటలకు హృషీకేశ్‌లోని హోటల్ మేనకకు అతడ్ని తీసుకురా..... బార్‌లో కూర్చోపెట్టు........పది నిమిషాలు గడిచాక ఏదో వంకతో నువ్వు బయటకొచ్చేస్తావ్. బయటికొచ్చిన నువ్వు ముస్సోరీలోని నీ గెస్ట్‌హౌస్‌కొచ్చేస్తావ్."

"మరి......అమ్మాయి.........." ఏదో అడగబోయింది నిశాంత.

"ఆ ఏర్పాట్లన్నీ ఎప్పుడో జరిగిపోయాయి. అతడ్ని పాడు చేయడానికి హైక్లాస్ కాల్‌గర్ల పది గంటల క్రితమే బొంబాయి నుంచి బయలుదేరింది. నీ పని నువ్వు సక్రమంగా చెయ్యి......విష్ యు గుడ్‌లక్" ఫోన్ పెట్టేశాడు దేశ్‌ముఖ్.

హృషీకేశ్ , హోటల్ మేనక, కాల్‌గర్ల్......

చేర్చడం.......

తన చేతుల్తో తను అతన్ని ఒక కాల్‌గర్ల్‌కి అప్పగించగలదా?

నిశాంత మెదడంతా మొద్దుబారిపోయినట్లయిపోయింది.

సరిగ్గా........

పది నిమిషాలు గడిచాయి. టెలీఫోన్ మోగింది..........రీసివర్ అందుకుంది.

"నేనే........దేశ్‌ముఖ్‌ను"

"చెప్పండి సర్."

"నీ చేతుల్తో నువ్వు అతడ్ని కాల్‌గర్ల్‌కి అప్పగించడానికి సందేహిస్తున్నావా?"

"నో......నో సర్......." తత్తరపాటుతో అందామె.

"నాకు తెలుసు. నీ మనసులో ఎక్కడో అతని మీద ప్రేముందని, రాజీవ్‌గాంధీని పర్సనల్‌గా అభిమానించే ధాను తాను బాంబుగా మారడానికే నిశ్చయించుకుంది. ఎందుకో తెలుసా? పగ, కక్ష, కసి.......ప్రమను తుడిచెయ్. ఇంకో విషయం......నీ తండ్రి నువ్వు హైద్రాబాద్ రైలెక్కిన టైమ్‌లోనే యాక్సిడెంటుకు గురయ్యాడు తెలుసా? డాక్టర్లు కుడికాలు తీసేశారు తెలుసా?"

దిగ్భ్రాంతితో వింటోంది నిశాంత ఆ మాటల్ని.

"నిజంగానా! మీకెలా తెలుసు? ఇప్పుడెలా వున్నాడు మా నాన్న?" ఆత్రుతతో అదిగిందామె.

"మీ నాన్న ఆర్టిఫిషయల్ కాలుతోనయినా నడిస్తే బాగుంటుంది కదూ?"

"అవున్సార్"

"మరో ఆలోచన లేకుండా అతడ్ని ఉమనైజర్‌ని చెయ్యి.......సరీగా మూడో రోజుకి మీ నాన్న కృత్రిమ కాలుతో నడిచే ఫోటోని నువ్వు చూస్తావు.....ఆలోచించుకో" ఫోన్ పెట్టేశాడాయన.

గిజగిజ లాడిపోయింది నిశాంత మనసు.

తండ్రి రూపం ఒక్కసారి కళ్ళముందు కదలాడింది. అప్రయత్నముగా ఆమె కళ్ళంట కన్నీళ్ళొచ్చాయి.

తను ఇరుక్కున్నది ఆగాధంలో కాదు.......ఊబిలో తను బంధింప బడింది పంజరంలో కాదు.......కత్తుల బోనులో. నడుస్తున్నది నిప్పులవంతెన మీద.

తప్పదు......తన తండ్రి కోసం, తన గ్రామం కోసం, తన బాల్యంని వెక్కిరించిన పేదరికాన్ని నాశనం చెయ్యాలంటే తప్పదు......తన మనసుని పూర్తిగా, శాశ్వతంగా చంపుకోక తప్పదు.

అతన్ని తను ప్రేమించడంలేదు. అతను తనకేమీ కాడు. అప్రయత్నంగా కళ్ళల్లోంచి ఉబుకుతున్న కన్నీళ్ళను చేత్తో తుడుచుకుని లేచి నిలబడింది నిశాంత.

* * * * * * * *

అప్పటికప్పుడు సిద్ధార్థను ఎలా కాంటాక్ట్ చేయాలో అర్థం కావటం లేదు నిశాంతకు.

అతను తనకు ఫోన్ నెంబర్ యివ్వలేదు. అతనికి యిప్పటివరకూ పర్సనల్ ఫోన్స్ రాలేదనే విషయం తెలుశామెకు.

ఏ ఫోనయినా అనంతమూర్తి ద్వారా వెళ్ళాల్సిందే అనంతమూర్తికి ఫోన్ చేస్తే?

అతనితో తన సాన్నిహిత్యం గురించి అనంతమూర్తికి తెలిసిపోతే ప్రమాదం.

సడన్‌గా నిశాంత దృష్టి టేప్‌రికార్డర్ మీద పడింది. టేప్‌రికార్డర్ పక్కన అతను తనకు ప్రేమతో యిచ్చిన కేసెట్.

ఆ కేసెట్ అతని గొంతులో నిండిపోయిన తను

నిశాంత ........నిశాంత.......నిశాంత.......

ఆ కేసెట్‌ని తీసుకుని రెండోవేపున మెసేజ్‌ని రికార్డ్‌ని చేసి దానిని కవర్లో పెట్టి గెస్ట్‌హౌస్‌లోంచి బయటికొచ్చి కారెక్కింది నిశాంత.

పది నిమిషాల తర్వాత కారు కొరియర్ సర్వీస్ ఆఫీస్ ముందు ఆగింది.

* * * * * * * * * * *

హృషీకేష్‌లోని హోటల్ మేనక......

బార్‌రూమ్ అదే పనిగా తన మాత కాదనలేక తాగుతున్న సిద్ధార్థవేపు జాలిగా చూస్తోంది నిశాంత.

ఆ హోటల్, ఆ బార్ అతని కోసం ఒక రోజు పూర్తిగా దేశ్‌ముఖ్ మనుషులు బుక్ చేశారన్న విషయం నిశాంతకు తెలీదు.

విశాలమైన ఏ సీ. బార్లో వాళ్ళిద్దరే-

అనుమానంగా పరిసరాలని గమనిస్తోంది ఆమె.

"ఉమర్ ఖయ్యాం దగ్గర కూర్చుని ఆయన ప్రియురాలు కూడా ఇలాగే తాగించేదట నిశా....నీకు తెలుసా......ఇలాంటి అదృష్టం ఎంత మందికి వస్తుంది చెప్పు నువ్వేమిచ్చినా....... ఎక్కడకు రమ్మన్నా వస్తాను ఎందుకో తెలుసా?"

"ఎందుకు?" తత్తరపాటుతో అడిగింది నిశాంత.

"సింపిల్ అండ్ గ్రేట్........నిన్ను నేను ప్రేమిస్తున్నాను గనక" బాటిల్ ఎత్తి గడగడ తాగేస్తున్న అతన్ని వారించలేకపోయింది.

చేతి వాచీ వేపు చూసుకుంది ఆమె.

లేచి నిలబడిందామె.

"హె.......హెక్కడికి?" గాభరాగా మత్తుగా అడిగాడతను.

"ఫైఫ్ మినిట్స్.......ఇప్పుడే వస్తాను" లేచి బార్ రూమ్ మెయిన్ డోర్ వరకూ వచ్చి వెనక్కి తిరిగి చూసింది.

సిద్ధార్థ తాగుడు ధ్యాసలో వున్నాడు.

బయటికొచ్చి కారు వేపు నడిచింది. నలువేపులా చూసింది.

గేట్‌కీపర్ తప్ప ఎక్కడా ఒక్క మనిషి లేడు. కానా ప్రాంతంలో దేశ్‌ముఖ్ మనుషులుంటారని ఆమెకు తెలుసు.

దూరంగా చెట్టు కింద వ్యాన్‌లున్నాయి.

డోర్ తెరచి ఫ్రంట్ సీట్లో కూర్చుని ఇగ్నీషన్ కీ తిప్పింది. కారు స్టార్టయింది.

కారు నెమ్మదిగా హోటల్లోంచి బయటికొచ్చింది.

తనేం చేయాలో ముందుగానే నిర్ణయించుకున్న నిశాంత కారుని హోటల్ వెనకకు పోనిచ్చి రోడ్డువార పార్క్‌చేసి, వెనక గోడ దూకిలోనికొచ్చింది.

కిచెన్ రూమ్‌లోకొచ్చి, అక్కడనుంచి ఫస్ట్‌ఫ్లోర్ మెట్లెక్కింది.

కిచెన్ రూమ్‌లోంచి దర్జాగా వెళుతునన నిశాంత వేపు ఒకళ్ళిద్దరు ఆశ్చర్యంగా చూశారు.

పోలీసుల రైడింగు సమయంలో అమ్మాయిలు ఆ దారంటే బయటకు వెళ్ళడంవాళ్ళకు తెలుసు.

నైట్ బల్బ్ మసక వెల్తురులో ఫస్ట్ ఫ్లోర్ మసగ్గా వుంది.

ఫస్ట్ ఫోర్లో ఆ చివర..........

ఏకాంతంగా ఓ సూట్. ఆ సూట్లోనే లైట్లు వెలుగుతున్నాయి. గబ గబా ఆ సూటు వేపె నడిచింది నిశాంత.

నెమ్మదిగా డోర్ తెరిచి లోనికి అడుతుపెట్టిన నిశాంత అక్కడున్న వ్యక్తి వేపు ఆశ్చర్యంగా చూసింది.

కాల్‌గర్ల్, సిద్ధార్థ కోసం వెయిట్ చేస్తున్న కాల్‌గర్ల్. ఆ అమ్మాయిని ఎప్పుడో, ఎక్కడో తను చూసింది.

ఎక్కడ చూసిందో జ్ఞాపకం రావడం లేదు అమెకు.

నిశాంత వేపు షూటిగా చూస్తున్న ఆ అమ్మాయి మొదట కంగారుపడి, తర్వాత తేరుకుంది.

"నువ్వే కంపెనీ?" అలవాటుగా అడిగింది.

"సిద్ధార్థ కోసమేనా?" మరే ఉపోద్ఘాతం లేకుండా అడిగింది నిశాంత.

అవునన్నట్టు తలూపింది ఆ అమ్మాయి.

"ఈ రాత్రి అతనితో గడిపితే నీకెంతొస్తుంది?" సూటిగా ప్రశ్నించింది ఆమె.

"ట్రైన్ చార్జీలు పోను ఇరవై వేలు"

"నేను యాభై వేలిస్తాను. రెడీ క్యాష్........సిద్ధార్థను వదిలేస్తావా?" హేండ్‌బ్యాగ్‌లో చెయ్యి పెట్టి నోట్లకట్టను బయటకు తీసింది ఆమె.

"ఏం .......ఆ కుర్రాడు నీ లవరా? తెలివిగా అడిగింది ఆ కాల్ గర్ల్.

"అవును........నాకీ హెల్ప్ చేయగలవా?"

"డబ్బిస్తానన్నావ్ గదా......ఎందుకు చేయను " ఆ డబ్బును అందుకుంటూ అంది ఆ కాల్‌గర్ల్.

"నువ్వెక్కడుంటావ్?" ప్రశ్నించింది ఆమె.

"నాకిలాంటి మతలబులు తెలుసులే. నా గురించి పట్టించుకోకు.......నువ్వెంజాయ్ చేయ్" ఆ సూట్‌లోంచి బయటపడింది ఆ కాల్‌గర్ల్.

పదినిమిషాలు గడిచాయి.

బెడ్‌రూమ్‌లో లైట్లన్నీ ఆర్పేసి, బెడ్ మీద బెడ్ షీట్ కప్పుకుని సిద్ధార్థ కోసం ఎదురుచూస్తోంది ఆమె.

బార్‌లోంచి ఆ సూట్ వరకూ సిద్ధార్థను తీసుకొని వచ్చిన మేనేజర్-

"మీక్కావలసిన వ్యక్తి ఈ సూట్‌లోనే వున్నారు......గో ఆండ్ ఎంజాయ్ సర్" చెప్పేసి వెళ్ళిపోయాడు.

అతను లోనికు అడుగుపెట్టాడు.

"నిశా.....నిశాంతా............వేరార్‌ర్యూ" మత్తుగా అరుస్తూ బెడ్‌రూమ్‌లోకి అడుగుపెట్టిన సిద్ధార్థను ఓరకంట చూస్తోందామె.

అతన్ని చూడగానే మొట్టమొదటిసారిగా భయపడింది ఆమె.

పూర్తిగా మత్తులో వున్నాడతను. పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నాడు.

"నిషాంతా........నువ్వెక్కడున్నా.........నేను నిన్ను కనుక్కోలేనను కున్నావా......చూడు...... చూడు.......నిన్ను" ముందుకు రాబోయిన అతను కార్పెట్‌ను తన్నుకుని కిందపడిపోయాడు.

రెండుసార్లు లేవడానికి ప్రయత్నించినా లేవలేకపోయాడు.

పది నిమిషాల తర్వాత-

అతని పరిస్థితిని గమనించిన ఆమె అతన్ని బెడ్ మీద పడుకో బెట్టింది. బెడ్ షీట్ కప్పి తనూ పక్కనే పడుకుంది.

పావుగంట తర్వాత-

అతని కుడి చెయ్యి తన మీద పడగానే వులిక్కిపడింది ఆమె చేతి స్పర్శ మృదువుగా వుంది. ఆ చెయ్యి మెల్లిగా ఆమె ముఖాన్ని భుజాన్ని స్పృశిస్తోంది.

ఎలా.....ఎలా.....ఎలా.....ఈ పరిస్థితి నుంచి తప్పించుకోవడం ఎలా?

“ఐ లవ్ యూ......నిశా.....ఐ లవ్ యూ” చెవిలో గుసగుసలాడుతున్నాడు.

ఆ ప్రేమ, ఆ మార్దవం, ఆ స్పర్శ ఆమెకు కొత్తగా వుంది.

ఆ అనుభూతి వింతగా వుంది.

ఆమె వంటినిండా సన్నిని చిరు చెమటలు. తనను మీదకు లాక్కుంటున్న అతన్ని ఎలా వారించాలో అర్థం కావటంలేదు ఆమెకు.

రెండే రెండు నిమిషాలు....అకస్మాత్తుగా.......

“నిశా........ఐ లవ్ యూ” మత్తుగా పక్కకు జారుకుంటున్న అతని వేపు అయోమయంగా చూసింది ఆమె.

అప్పటికే అతను పూర్తిగా స్పృహ తప్పిపోయాడు.

అంతవరకూ బెంగగా వున్న ఆ కళ్ళు అంతలోనే జాలిగా చెమ్మగిల్లాయి.

బెడ్‌లైట్ లేత వెలుతులో-

చాలా సేపటి వరకూ అతని వేపు చూస్తూ కూర్చుంది ఆమె.

రెండు గంటలు తర్వాతా-

ఆ హోటల్లోంచి బయటపడిందామె రహస్యంగా వెనక నుంచి.

* * * * * * * *

రెండు గంటలు గడిచాయి.

దేశ్‌ముఖ్ నుంచి ఫోన్‌లేదు. మెసేజ్ లేదు. ఆ రోజు రాత్రి తర్వాత సిద్ధార్థ ఎలా వున్నాడో తెలీదు.

ఆ గాభరాలో కాల్‌గర్ల్‌తో గడపలేదన్న విషయం దేశ్‌ముఖ్‌కి తెలిస్తే?

ఒక పక్క ధైర్యంగా వున్నా, మరోపక్క మనసు పీకుతోంది నిశాంతకు.

సరిగ్గా అదే సమయంలో ఫోన్ మోగింది.

వెంటనే రిసీవర్ అందుకుంది ఆమె.

“వెల్ బేబీ....ఆ రోజు రాత్రంతా సిద్ధార్థ ఆ కాల్‌గర్ల్ పొందులోనే స్వర్గం అంచులు అవి చుసాట్టా కదా?”

అలా అడుగుతున్న ఆయనకి ఎలా చెప్పాలో అర్థంకాలేదు ఆమెకు.

“ఆ విషయం మీకెలా తెల్సింది సర్?”

“అన్ని విషయాలు ఎలా తెలుస్తున్నాయో ఈ విషయం కూడా అలాగే తెల్సింది. తన కోసం అవసరమైతే బొంబాయి వచ్చేస్తానన్నాడట సిద్ధార్థ” నవ్వుతూ చెప్పాడాయన.

“ఎవరికోసం?” ఆశ్చర్యంగా అడిగిందామె.

“ఆ కాల్‌గర్ల్ కోసం......తనే నా దగ్గరికొచ్చి సిద్ధార్థతో తను పంచుకున్న అనుభవాన్ని పూసగుచ్చినట్టు చెప్పి వెళ్ళిపోయింది. చూశావా! అతనికి కావాల్సింది ప్రేమ కాదు-కోరిక....అతనికి కావాల్సింది నువ్వు కాదు- ఓ అడది! అందుచేత........”